# తెలంగాణ సైనికుడు కేసీఆర్

- ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం
- అభివృద్ధిని చూడలేని కాంగ్రెస్
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



గొర్లవీడులో ప్రచారానికి హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ ): 'సీఎం కేసీఆర్ తెలంగాణ సైనికుడు. ఆయన పాలనలో రాష్ట్రం సుభీక్షంగా ఉంది. రాష్ట్రాన్ని రాబంధుల భారీ నుంచి కాపాడుతున్నాడు.' అని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి, గుడాడ్‌పల్లి, గొర్లవీడు, వజినపల్లి, నేరేడుపల్లి గ్రామాల్లో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడుతున్నారని, వాళ్లు కళ్లు ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. కరెంటు కష్టాలు తీరలేదా ? గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠ ధామాలు, ఇంటింటికీ గోదావరి జలాలు, కల్యాణలక్ష్మీ, పేద విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు, రైతుబంధు, రైతు బీమా ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత లిస్టు ఉంటుందని, పల్లె ప్రగతితో గ్రామాలన్నీ శుభ్రంగా మార్చలేదా అని ప్రశ్నించారు. భూపాలపల్లిని మున్సిపాలిటీ, జిల్లా కేంద్రం, సమీకృత కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కళాశాల, జిల్లా ప్రధాన దవాఖాన తీసుకరాలేదా అని ప్రశ్నించారు. అభివృద్ధే జరగలేదన్న సన్నాసులకు ఇవి కనిపిచడంలేదా అన్నారు. వారి పాలనకు కేసీఆర్ పాలనకు తేడా కనిపించడంలేదా అని మండపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తాటతీస్తామంటూ అధికారులు, నాయకులు, పోలీసులను బెదిరింపులకు గురిచేస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడేవారు లేరన్నారు. రాష్ట్రం, గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



గుడాడ్‌పల్లిలో నేతలతో కలిసి నినదిస్తున్న గండ్ర

### *ఉద్యమంలో మీరెక్కడున్నారు ?*

**– రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి**

ఇప్పుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడున్నారని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి మండిపడ్డారు. 1956లో తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో కలిపిన చరిత్ర కాంగ్రెస్‌ది కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమ ఫలితంగా తప్పని పరిస్థితిలో కాంగ్రెస్ తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించిందన్నారు. సాధించుకున్న తెలంగాణను కేసీఆర్ పదేళ్లలో అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిపాడన్నారు. రూ.50లక్షలతో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డిని టీ పీసీసీ చైర్మన్‌ని చేయడం బాధాకరమన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, మళ్లీ పాత రోజులకు అవకాశం ఇవ్వకుండా కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్యా సాగర్‌రెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మందల రవీందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజేశ్‌నాయక్, సర్పంచులు ఉడత లక్ష్మీ అయిలయ్య, కాసగాని కవితా దేవేందర్, తాళ్లపల్లి స్వామి, రమా రమేశ్, నాయకులు పింగిళి రవీందర్‌రెడ్డి, బొనగాని రమేశ్, పినగాని నర్సయ్య, చిందం కిరణ్, మొయినొద్దీన్ పాల్గొన్నారు.



వెంకటాపూర్ మండలం లింగాపూర్‌లో మహిళలకు బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

# పోడు భూములకు పట్టాలిచ్చింది బీఆర్‌ఎస్సే

- గిరిజనుల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం..
- సీతక్క నియోజకవర్గానికి చేసిందేమిటో చెప్పాలి.. ఇచ్చిన మాట కోసం సచ్చేదాక పనిచేస్త
- బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి.. బీఆర్‌ఎస్‌లో 150 మంది చేరిక

వెంకటాపూర్, నవంబర్ 26 : కాంగ్రెస్ గిరిజనుల పోడు భూములను లాక్కుంటే బీఆర్‌ఎస్ వారికి పట్టాలిచ్చి ఆదుకున్నదని ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం మండలంలోని పాలంపేట, నర్సాపూర్, జవహర్ నగర్, కేశవాపూర్, తిమ్మాపూర్, శాతరాజుపల్లి, పాపయ్యపల్లి, ఇంచెం చెరువుపల్లి, సింగరకుంట పల్లి, నర్సింగాపూర్, రాజేశ్వర్‌రావుపల్లి, లింగాపూర్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆమె మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు పిచ్చి పట్టినట్టుందని, ఊరూరూ తిరుగతూ బీఆర్‌ఎస్ నాయకులను బూతులు తిడుతున్నదని, ఆమెకు ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్, రాష్ట్రానికి, నియోజకవర్గానికి చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. చావునోట్లో కేసీఆర్ తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని, అది ఆగం కాకూడదని పదేళ్లలో ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ధనసరి అనసూయ ములుగు నియోజకవర్గానికి చేయాల్సిన పని గురించి ఒక్కసారైనా సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం ఇచ్చిందా అని అన్నారు. గిరిజనుల భూములను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కొని చెట్లు పెట్టినప్పుడు ఎమ్మెల్యేగా ఏం చేశావని సీతక్కను ప్రశ్నించారు. ఇచ్చిన మాట కోసం సచ్చేదాక పనిచేసే తత్వం నాదన్నారు. ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు. జవహర్‌నగర్ గ్రామంలోని వివిధ పార్టీల నుంచి 150 మందికి పైగా నాగజ్యోతి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రచారంలో మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, జడ్పీటీసీ గై రుద్రమదేవీ అశోక్, ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, సీనియర్ నాయకులు మల్క రమేశ్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

- శ్రీధర్‌బాబు ఏనాడూ ప్రజలను పట్టించుకోలేదు
- గ్యారెంటీ, వారెంటీ లేని పార్టీని నమ్మి మోసపోవద్దు
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- పలిమెల, మహదేవపూర్ మండలాల్లో ప్రచారం

పలిమెల/ మహదేవపూర్, నవంబర్ 26 : మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధికి దూరం చేసిన కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలను ఓట్లు అడిగే హక్కులేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం ఆయన పలిమెల మండలంలోని లెంకలగడ్డ, పంకెన, మోదేడు, బోడాయిగూడెం, పలిమెల, కామన్‌పల్లి, ముకునూరు, నీలంపల్లి, బూర్గుగూడెం, దమ్మూరు, సర్వాయిపేట, మహదేవపూర్ మండలకేంద్రంతో పాటు అంబట్‌పల్లి, సూరారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముందుగా లెంకలగడ్డలో ప్రారంభమైన యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయా గ్రామల్లో మధు మాట్లాడుతూ ఏండ్లతరబడి మంథనిని ఏలిన కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. పలిమెలను మండలంగా ఏర్పాటు చేసి పెద్దంపేట నుంచి నీలంపల్లి వరకు సుమారు పదకొండు వంతెనలు నిర్మించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. కానీ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఈ ప్రాంతంవైపు ముఖం చూపలేదన్నారు. శ్రీధర్ బాబు కుటుంబం ప్రజలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో అన్నదమ్ములు ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్యపెడుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్‌ఎస్ తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. గ్యారెంటీ, వారంటీ లేని కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవ్దన్నారు. తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రభుత్వ పథకాలతో పాటు, తన తల్లి పేరుతో నిర్వహిస్తున్న ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. నిరుపేదలకు పెళ్లిల్లు, ఇంటి నిర్మాణానికి తనవంతు సాయం చేసి వారికి ఎలాంటి ఖర్చు లే కుండా చూస్తాన్నన్నారు. గెలిచినా ఓడినా ప్రజల మధ్య ఉండే తనను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో వచ్చేది మళ్లీ కేసీఆర్ సర్కారేనని నన్ను గెలిపిస్తే కేసీఆర్ ఇప్పటికే ఈప్రాంతానికి వెయ్యి కోట్ల నిధులు ఇస్తానని ప్రజల సాక్షిగా హామీ ఇచ్చారు. అనంతరం లెంకలగడ్డతో పాటు తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారినిథు బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, పలిమెల, మహదేవపూర్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పెండ్యాల మమతా మనోహర్, మహిళా విభాగం మంథని అధ్యక్షురాలు గీతబాయి, మండల అధ్యక్షురాలు పద్మ, సర్పంచులు రమాదేవి, నాగయ్య, పుష్పలత, సత్యనారాయణ, నరేష్, చుక్కమ్మ, సమ్మక్క, శ్రీపతిబాపు, ఓడేటి పద్మా రవీందర్‌రెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, సర్పంచ్ ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీం ఖాన్, ఎంపీటీసీలు జయశ్రీ, చల్లా పద్మా ఓదెలు, మహిళా మాజీ అధ్యక్షురాలు అరుణ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అన్కారీ ప్రకాశ్, పోత వెంకటస్వామి, చల్ల మోహన్‌రెడ్డి, అన్కారీ ప్రభాకర్, తడకల రమేశ్, అడుప లక్ష్మీనారాయణ, శ్రీహరి, పవన్, పట్టణ అధ్యక్షుడు కే రాకేశ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సాజిద్ అలీ, హఫీజ్, అక్బర్, మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, చనినాల సంతోష్, దేవులపల్లి కేశవ్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పలిమెల మండలంలో బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వస్తున్న మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్